సూర్య
నేటి దినపత్రిక
17 వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,3 ఏప్రిల్ 2024


# 3 నుండి 6 వరకు సామాజిక భద్రతా పింఛన్‌లు

- తీవ్రమైన అనారోగ్యం,వీల్ చైర్‌కు పరిమితమైన వారికి ఇంటి వద్దే పంపిణీ
- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాలను పాటిస్తూ రాష్ట్ర ఉన్నతాధికారుల మార్గదర్శకాల మేరకు ఈనెల 3వ తేది బుధవారం నుండి ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7.00 గంటల వరకు సామాజిక భద్రతాపింఛన్లపంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని,విభిన్న ప్రతిభావంతులు, తీవ్రమైన అనారోగ్యం,వీల్ చైర్ కు పరిమితమైన వారికి ఇంటి వద్దే పంపిణీతో పాటు మిగిలిన వారికి పెన్షన్ దారుల సమీపంలోని సచివాలయాల ద్వారా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా పింఛన్ల పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్షల70 వేల మందికి సామాజిక భద్రతా పించన్లను పంపిణీ చేయవలసి ఉందన్నారు.

పెన్షన్ పంపిణీపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మార్గదర్శకాలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్లు అందజేయడంలో కేవలం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మాత్రమే పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో పెన్షన్ పంపిణీలో ఈ విధమైన ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయ రాజును కలెక్టర్ ఆదేశించారు.





# స్వేచ్ఛగా, నిర్భయంగా, స్వచ్ఛంధంగా ఓటు హక్కు

## సాయుధ దళాల మార్చ్ పాస్ట్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జెసి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రికఎన్నికల్లో జిల్లా ప్రజలుస్వేచ్ఛగా, స్వచ్ఛంధంగా ఓటు హక్కు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్‌వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి పోలీస్ సిబ్బంది, సాయుధదళాల సిబ్బందితో నిర్వహించిన ప్లాగ్ మార్చ్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా, నిస్పక్షపాతంగా ,స్వేచ్ఛగా ఓటువేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రజలుస్వచ్ఛంధంగా ఓటుహక్కు వినియో గించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళినిఅనుసరించి జిల్లాలో పోలీస్, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖల ఆధ్వర్యంలో చెక్ పోస్టులవద్ద స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్(ఎస్ఎస్‌టి)ఫ్లయింగ్ సర్వేలైన్స్ టీమ్‌లు ,(ఎఫ్ఎస్‌టి), వీడియోనిఘా బృందాలు (వియస్‌టి) ఏర్పాటు చేసితనిఖీలు ముమ్మరంగానిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 8 వేల నుండి 10 వేలవరకుపోలీస్‌సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇందులో కేంద్ర బలగాలు (సిఐఆర్ఎఫ్) 3 బృందాలు జిల్లాకు కేటాయించడంజరిగిందనిఅందులో2బృందాలు ప్రస్తుతం జిల్లా అంతటా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నా యన్నారు. ఇందులో భాగంగా మంగళవారంఏలూరు నగరంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు .బ్యానర్స్,ర్యాలీలు, పోస్టర్స్, పబ్లిసిటీ, ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు.దీనికి సంబంధించిన ఇప్పటికే రాజకీయ పక్షాలకు అవగాహన పరిచామన్నారు .దీని నిమిత్తం ఎన్నికల కమీషన్ రూపొందించిన సువిధ యాప్‌లో ధరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల కమీషన్ ఓటుకలిగిన ప్రతిఒక్కరూ ప్రశాంత మైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని ఇందులో భాగంగా పోలీస్ శాఖ ద్వారా ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహించి ప్రజలకు ఓటును నిర్భయంగా వేసుకోవడానికిమేమున్నామనేభరోసాతో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా,నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాలలోకేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు ను నిర్వహిస్తూ ప్రజలకు ధైర్యాన్ని మరియు భరోసాను కల్పిస్తున్నామన్నారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతోకలిసి జిల్లా పోలీసులు ప్రజలభద్రతకుభరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేవిధంగా, శాంతిభద్రతలను కాపాడేలక్ష్యంగాకవాతునిర్వహించడం ముఖ్యఉద్దేశ్యమన్నారు.ఎన్నికలుప్రశాంతంగా నిర్వహిం చేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, ఏలూరురిటర్నింగ్ అధికారిఎం.ముక్కంటి, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్ వెంకటకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ,డిఎస్పీఇశ్రీనివాసులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, ఏలూరు 1,2&4 టౌన్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, ప్రభాకర్ రావు, వి.వెంకటేశ్వరరావు, అర్.ఐపవన్ కుమార్,ఎస్ఐలక్ష్మణ్ బాబు, సాదిక్, ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.మాలతి, పాల్గొన్నారు .

# పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తన నియమావళి

–జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి బ్యాంకుల నుండిసమాచారాన్ని అందజేయడంపై మంగళవారం జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్–324 ప్రకారం ఎన్నికల ప్రచారంలో అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి బ్యాంకుల నుండి సమాచారం పొందవచ్చు అన్నారు. గత 2నెలల్లో రూ.95 వేలకు మించి డిపాజిట్ లేదా ఉపసంహరణకు సంబంధించి సరైన కారణంలేని లావాదేవీల సమాచారాన్ని అందజేయాలని కోరారు. నియోజకవర్గంలోని అనేక మంది వ్యక్తుల ఖాతాలకు ఒక బ్యాంకు ఖాతా నుండి ఆర్‌టిజిఎస్ ద్వారా ఎలాంటి పూర్వాపరాలు లేకుండా అసాధారణంగా బదిలీలకు సంబంధించిన వివరాలు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య,జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు,లీడ్ బ్యాంకు మేనేజరుఎ.నాగేంద్ర ప్రసాదు,వివిధ బ్యాంకుల ప్రతినిధులు,ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గాప్రసాదు,డిప్యూటీ తహాశీల్దారు యం.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహం సందర్శన

–జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక శనివార పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ వసతి గృహంలోబాలలకుఅందుతున్నవసతులపైన,ఆహార పదార్థాలు నాణ్యత పైనఆరా తీశారు. శుభ్రత, ఆహార పదార్థాల నాణ్యతలో రాజీ పడొద్దని, పరిశుభ్రతను పాటించాలని నాణ్యమైన పోషక ఆహార పదార్థాలను అందించాలని,తద్వారా బాలురు ఆరోగ్యంగా ఉండి చదువును అభ్యసించడానికి, క్రమశిక్షణలో ఉండటానికి తోడ్పడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం సూపరింటెండెంట్ పి.శ్రీవల్లి,సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలి



టి.నరసాపురం,మేజర్‌న్యూస్ : బీజేపీటీడీపీ,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని పోలవరం నియోజకవర్గం అభ్యర్థిచిర్రి బాలరాజుకోరారు. మంగళవారం మండలంలో అప్పల రాజుగూడెం ,బండివారి గూడెం, మక్కినవారిగూడెం, మర్రి గూడెం పంచాయితీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లోఉమ్మడికూటమి పోలవరం నియోజక వర్గం అభ్యర్థిగా,ఏలూరు పార్లమెంటుఅభ్యర్థినిఅధికమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య,నవీన్ ,పెంటారావు,మాంద్రురాంబాబు,ఇమామ్,జట్లా సత్యనారాయణపాల్గొన్నారు.

## సచివాలయం వద్దనే పెన్షన్లు పంపిణీ

కమిషనర్ వెంకటేశ్వరరావు



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధనలు ఉల్లంగించకుండా, సచివాలయం వద్దనే పెన్షన్ పంపిణి చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారంసంబంధిత అధికారులతో ఆయనసమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ బాధ్యత తీసుకొని, నోడల్‌ఆఫీసర్స్‌గా మునిసిపల్ సిబ్బంది సహకారంతో పెన్షన్‌పంపిణి చేయాలన్నారు. లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు సామియానా, కుర్చీలు, మంచినీరు,ఓఆర్‌యస్‌పాకెట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఈ సమాచారం మైకు ద్వారా, సెక్రటరీల ద్వారా తెలియజేయాలన్నారు. అమౌంట్ 3వ తారీకున వస్తే వెంటనే పంపిణీ చేసే విధంగాతగినఏర్పాట్లు చేస్తున్నామనికమీషనర్ అన్నారు.

# రూ.133.68 లక్షల విలువైన నగదు, మద్యం సీజ్

- సువిధ ద్వారా అందిన 443 అనుమతులు జారీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా అందిన అభ్యర్థనలలో ఇంతవరకూ 443 అనుమతులు ఇవ్వటం జరిగినదని జిల్లా కలక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ఏలూరు కలక్టరేట్‌లో జిల్లా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ సెంటర్‌నుఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు.ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా 705 అభ్యర్థనలు రాగా వాటిలో ఇంతవరకూ 443 అనుమతులు జారీ చేయగా మరో 17 పరిశీలనలో ఉన్నాయన్నారు. సరైన రీతిలో దరఖాస్తు చేయబడని 245 తిరస్కరించబడ్డాయన్నారు. సి–విజిల్ ద్వారా 214 ఫిర్యాదులు అందగా వాటిలో 121 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు మరో 93 ఎన్నికలకు సంబంధం లేని ఫిర్యాదులు తిరస్కరించబడ్డాయన్నారు.

మీడియాలో ఎన్నికల ఉల్లంఘనలకు వచ్చిన 71ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. యఫ్.యస్.టి, యస్.యస్.టి, పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా చేబట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలుకోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.133.68 లక్షల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా సిఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూల్ ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

తమ కుమార్తె ప్రీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో కలక్టర్ దంపతులు





**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఒకజిల్లాఉన్నతాధికారిఅయివుండి సామాన్యుడి లా కూర్చుండిపోయారు ఆయన. పిల్లల ప్రీ గ్రాడ్యుయేషన్ సభలో తల్లిదండ్రులతో పాటు జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్, ఆయన సతీమణి డా.మానస కూర్చుని తమ కుమార్తె రాశ్మి శహస్ర అన్విత ప్రీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఆనందంగా తిలకించారు. సాధారణ తల్లిదండ్రుల లాగే కలెక్టర్ దంపతులు హాజరై ఆసాంతం అందరి మధ్యలో కూర్చొనడంచూసినపలువురు అభినందించారు. ఏలూరులోని స్థానిక సర్ సిఆర్ రెడ్డి పాఠశాలలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్ సిఆర్ రెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ఎంబిఎస్‌వి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీ కొడాలివెంకట సుబ్బారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దంపతులు పాఠశాలలో ప్రీ ప్రైమరీ చదువుతున్న తమ చిన్నారి గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని తిలకించడానికి విచ్చేశారు.వారిద్దరూ తల్లిదండ్రుల మధ్య కూర్చునితమచిన్నారి ప్రీగ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఆనందంతో తిలకించారు. సర్ సిఆర్ రెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ ఎంబిఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే అనేది ప్రీ ప్రైమరీ విద్యార్థులభవిష్యత్తుకు కొత్తపునాదులు వేసేదిగా ఉంటుందని ఇది కేవలం విద్యార్థులకే కాదు తల్లిదండ్రులకు కూడా గర్వించదగ్గ రోజు అని తెలియజేశారు. తల్లిదండ్రులు తమపిల్లలతో ఎక్కువ సమయం గడపాలని వారితో ఆటపాటల్లో పాల్గొనాలని అలాచేస్తే పిల్లలకు తల్లిదండ్రుల పైన అపారమైన ప్రేమ ఏర్పడుతుందని అంతేకాక తల్లిదండ్రులకు తగిన వ్యాయామం కూడా లభిస్తుందని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించడానికి సర్ సిఆర్ రెడ్డి విద్యాసంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమారి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను,సమాజం పట్ల గౌరవభావాన్ని, పరిశుభ్రత ,సమయపాలన ప్రాముఖ్యతను తెలియజేసే విద్యను అందించి వారిని భవిష్యత్తులో గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడమే మా పాఠశాల ప్రధాన ధ్యేయమని తల్లిదండ్రులకు తెలియజేశారు.

కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్ని తమ విలువైన సమయాన్ని వెచ్చించినందుకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ II విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను ఉపన్యాసం పంచుకుని మరియు నృత్యప్రదర్శన ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు .ప్రీ ప్రైమరీ I విద్యార్థులు తమ నృత్య ప్రదర్శన ద్వారా అలరించి ప్రీ ప్రైమరీ II విద్యార్థులకు వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ II నుండి ఫస్ట్ క్లాస్ కు ప్రవేశం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్, పాఠశాల డైరెక్టర్ రాజ కళా శ్రీధరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కూటమి ప్రచారం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారం దూకుడు పెంచిన స్థానిక నాయకులు కైకలూరు 2వ వార్డులో మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు,జనసేన పార్టీ నాయకులు మైగాపుల రామాంజనేయులు ఆధ్వర్యంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి నాయకత్వం లో బలపరచిన బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టామహేష్‌యాదవ్‌ని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరి సూపర్ సిక్స్‌పథకాలనుఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సిపల్లి అప్పారావు, కోట కోటిలింగంబాబు (కె.కె.బాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల తెలుగుమహిళ కార్యదర్శి శీలం కృష్ణవేణి, జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు

–జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**త్వరలోజరగబోయే ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్యలకోసంవాట్సాప్ మెసేజ్, ఫొటోల ద్వారావాస్తవ సమాచారం ప్రజలకుఅధికారయంత్రాంగానికి అందించాలని కోరారు. దీనికి వాట్సాప్ నెంబర్ 9491041435 అందుబాటులో ఉంచామని,ప్రజలు దీన్ని వినియోగించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు.

## ముదునూరికి మద్దతుగా భార్య, కుమారుడు ప్రచారం



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరిప్రసాదరాజుకుఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన భార్య శారద వాణి, కుమారుడు శ్రీ కృష్ణంరాజు ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రసాదరాజుపల్లె నిద్ర చేస్తూ, తెల్లవారుజాము నుండే గ్రామంలో పర్యటిస్తూ, ప్రజలతో మమేకమై మళ్లీ గెలిపించాలని కోరుతున్నారు. ఆయనకు మద్దతుగా కొన్ని గ్రామాలను చేసుకుని భార్య కుమారుడు వేరువేరు గ్రామాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. తక్కువ సమయంలోఅన్ని గ్రామాల ప్రజలను వ్యక్తిగతంగా కలిసి చేసిన అభివృద్ధిని వివరిస్తూ మరొకసారి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలోని పలువార్డులు,నరసాపురంమొగల్తూరు మండలాల్లో అనేక గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రసాదరాజు, భార్య, కుమారుడు ప్రణాళిక బద్ధంగా పార్టీ నాయకులను కూడా విభజించుకుని ప్రచారంలో ముందున్నారు. వీరికి తోడుగా స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేలాగా చూసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నరసాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. గెలుపు ఓటములు ప్రజల నిర్ణయించినప్పటికీ, ప్రతి ఒక్క ఓటర్‌ను వ్యక్తిగతంగా కలవడంలో ముందుంటున్నారు.

## యాసిడ్ దాడి చేసిన వ్యక్తి అరెస్ట్




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో నాగేశ్వరరావు అనే వ్యక్తిపై యాసిడ్‌దాడిలో వ్యక్తిఅరెస్ట్. నిందుతుడు వివరాలు వెల్లడించిన జంగారెడ్డి గూడెం డిఎస్పీ రవిచంద్ర,సిఐరాజేష్,తడికలపూడి ఎస్సై, లక్కవరం ఎస్సై సుధీర్ బాబు నిందుతుడు టి.నర్సాపురం మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రంగిశెట్టి రమేష్‌గా గుర్తింపు నిందుతుడు నుంచి మోటార్ సైకిల్,యాసిడ్ సీసా స్వాధీనం.

## పాలకొల్లు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా కొలుకులూరి అర్జున్ రావు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లు మండలం వరిధనం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గం కు చెందిన కొలుకులూరి అర్జున్ రావును పాలకొల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా నియమించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చోటు కల్పించడం ఆనందంగా ఉందని, కష్టించి పని చేసే వారిని అధిష్టానం గుర్తించి తనకు టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు, ఇప్పటికే అనేక గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజలను కలిశానని ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, జాతీయ పార్టీ తరపున పోటీ చేయడం ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేదలందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు,

## ఈనెల 5న చంద్రబాబు పర్యటన..పొత్తూరి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 5వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నరసాపురం రానున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల మైదానంలో హెలికాప్టర్ దిగుతారని రామరాజు తెలిపారు. అక్కడనుండి మొగల్తూరు నరసాపురం రోడ్డు మీదగా నరసాపురం పట్టణం చేరుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్రసంగిస్తారన్నారు. అనంతరం పాలకొల్లు వెళ్తారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి శ్రేణులు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎన్నికల ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

### -స్పెషల్ జనరల్ అబ్జర్వర్ మిశ్రా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను పరిశీలించేందుకు మంగళవారం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా ఏలూరు విచ్చేసారు. తొలుత కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ మీడియా కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. తొలుత మీడియా కంట్రోల్ రూమ్ నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాలో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం,వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అందుకు సంబందించిన వివరాలను తెలియజేస్తూ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలు,ఫిర్యాదులకు సంబందించి వివరాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం సి విజిల్ పర్యవేక్షక విభాగాన్ని స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా తిలకించారు. స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి స్వాగతం పలికారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ,అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ,డిఆర్‌వో డి.పుష్పమణి,ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె.ఖాజావలి, ఎం.సూర్యతేజ,వై.భవాని శంకరి,కె.అద్దయ్య,ఎం.ముక్కంటి పలువురు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ విజయాన్ని కోరుతూ ఇంటింటి ప్రచారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** నర్సాపురం నియోజకవర్గంలో వైసీపీ తరపున పోటీ చేస్తున్న పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజులకు ఓట్లు వేయాలని కోరుతూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక 25వ బూత్‌లో ఆ పార్టీ నాయకులు కావలి నాని, కస్తూరి శ్రీనివాస్, ఇందిర తదితరులు ప్రచారం చేస్తూ ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా కానూరి బుజ్జి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నర్సాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీఅభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది కానూరి ఉదయ భాస్కరకృష్ణప్రసాద్(బుజ్జి)ను ఆ పార్టీ అధిష్టానంప్ర కటించిం ది.త్వరలో నామినేషన్ వేస్తాననిఈ సందర్భంగా బుజ్జి అన్నారు. రాష్ట్రంలో షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, ప్రస్తుత వైసిపి విధానాలతో ప్రజలు విసిగిపోయారని ఈ విషయాలన్నింటినీ ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తామని తెలిపారు.

## పెన్షన్ల పంపిణీపై అధికారులకు సూచనలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ పై మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం పంచాయతీ కార్యదర్శులు విద్యా & సంక్షేమ సహాయకులు వారికి ఎంపీడీవో సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లు దూరంగా ఉంటున్న దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకుని నిధులు విడుదల అయిన వెంటనే పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మోడిలో వైసీపీ నుండి దేశంలో చేరికలు



**నరసాపురంరూరల్,మేజర్ న్యూస్ :** మండలం లోని ఎల్బీచర్ల మోడీ గ్రామంలో వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి 20 కుటుంబాలకు చెందినవారు మంగళవారంచేరారు. తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ పొత్తూరు రామరాజు ఆధ్వర్యంలో లో మల్లుల రామకృష్ణ, జుతిగా రామారావు, మల్లులశ్రీను, గుబ్బల నాగరాజు, దొంగబాబ్జి, మల్లులశ్రీనివాసులు, గుబ్బల సత్యనారాయణ, బొక్క శ్రీనివాసు, గుబ్బల వెంకన్నబాబు, గుబ్బల హనుమంతురావు తదితరు లు పార్టీ కండువాలు కప్పు కున్నారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు వాతాడా ఉమామహేశ్వరావు,యల్ బి చర్ల మోడీ నాయకులు గుబ్బల హరిచంద్ర, గుబ్బలశ్రీనూ, గుబ్బల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ తది తరులు పాల్గొన్నారు.

## ఓటు వేసే బాధ్యత భవిష్య ఓటర్లు తీసుకోవాలి

### -స్వీప్ నోడల్ అధికారి ప్రభాకర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక పొట్టి శ్రీరాములు మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు జె సుధారాణి అధ్యక్షత 'భవిష్య ఓటర్ల అవగాహన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా స్వీప్ నోడల్ అధికారి జి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్య ఓటర్లు వారి కుటుంబ సభ్యులకు,స్థానికులకు విషయాలను చేర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. స్వీప్ యాప్ ద్వారా అవసరమైన వారు వాటర్ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ అవకాశమును కల్పించిందని తెలిపారు. విద్యార్థులుతో స్థానిక వీరమ్మ చెరువు వరకు ఓటుకు నోటు వద్దే వద్దు, చూనావ్ కా పర్వ్ – దేశ్ కా గర్వ్ నినాదాలతో స్థానిక వీరమ్మ పార్కు వద్ద మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ టీమ్ సభ్యులు చరణ్ తేజ్,సప్ప శ్రీనివాస్,ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే వెళ్ళి పింఛన్లు పంపిణీ చేయాలి

### మండల పరిషత్ అధికారులకు టీడీపీ నాయకుల వినతి



**పెదవేగి, మేజర్‌న్యూస్:** అవ్వ, తాతలకు అందించే సామాజిక పింఛన్లను లబ్దిదారుల ఇంటికే తీసుకెళ్ళి పంపిణీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని టీడీపీ నాయకులు పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించారు. పింఛన్ లబ్దిదారులు చాలామంది నడవలేని స్థితిలో ఉంటారని, కొంతమంది మంచానికే పరిమితమై ఉన్నారని, ఇంకొం తమంది దివ్యాంగులు ఉన్నారని. అలాంటివారికి ఇంటికే తీసుకెళ్ళి పింఛను అందించాలని నాయకులు కోరారు. జగన్రెడ్డి ప్రభుత్వం అనుయాయులైన కాంట్రాక్టర్లకు పింఛను సొమ్మును దోచిపెట్టి, ఇప్పుడు పింఛన్ల పంపిణీకి టీడీపీ, ఎన్నికల సంఘ ం కారణంగానే పింఛన్లను పంపిణీ చేయలేకపోతున్నామని నెపాన్ని 'వేయాలని చూస్తున్నారని టీడీపీ పెదవేగి మండల అధ్యక్షుడు బొప్పన సుధాకర్ అన్నారు. వలంటీర్లు వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారనే ఉద్దేశ్యంతో వారితో ఏం ఛన్లను పంపిణీ చేయించొద్దని చెప్పామే తప్ప, మొత్తం పింఛన్లను నిలుపుదల చేయమని ఎవ్వరూ చెప్పలేదని సుధాకర్ వివరించారు. కానీ వించన్ల సొమ్మును తన కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్ ఆ విషయాన్ని దాచిపెట్టి, నెపాన్ని ఇతరులపై వేయడానికి జగన్ కుటిలయత్నాలు చేస్తున్నాడని, ఇప్పుడు నిజం బయటపడడంతో మింగలేక, కక్కలేక జగన్ అండ్కో అవస్థలు పడుతోందని ఎదేవా చేశారు. వింఛనుదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారివద్దకే వెళ్ళి వించన్లను అందిం చాలని ఆయన విజప్తి చేశారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలో ఫోటో గ్రాఫర్గా వైసీపీకి చెందిన వ్యక్తిని తీసుకున్నారని. అతనిని ఆబృందంనుంచి తప్పించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి కేపీ.జాన్సను వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాతా సత్యనారాయణ. అన్నపనేని సురేష్ కుర్మా రమేష్ నాగు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు రాజీనామా



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నాయని వాలంటీర్లు అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సచివాలయం5 వాలంటీర్లు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను సెక్రటరీకి అందజేశారు. చంద్రబాబు, పవన్, బీజేపీ తీరుపై మనస్తాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు వాలంటీర్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వాలంటీర్లు మీడియాతో మాట్లాడారు. ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని అన్నారు. పెన్షన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం బాధ కలిగిందని తెలిపారు. తమ దగ్గర్నుంచి మొబైల్ సిమ్స్, డివైస్లు తీసేసుకున్నారని చెప్పారు. తాము ఎవరిదగ్గర డేటా సేకరించామో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తమను ఎన్నో రకాలుగా అవమానించినా భరించామని అన్నారు. పేదలకు ఇచ్చే పెన్షన్లను ఇవ్వకుండా అడ్డుకోవడం తమను బాధించిందన్నారు. ఉదయం నుంచి తమకు వృద్ధులు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారని అన్నారు.

## 29వ డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కరించండి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 29వ డివిజన్ కుమ్మరి రేవు ప్రాంతంలో గత 20 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న పేద ప్రజల దాహార్తిని తీర్చాలని సిపిఎం ఏలూరు నగర నాయకులు బి సోమయ్య, జె.గోపి డిమాండ్ చేశారు. మంగళవారం ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట కుమ్మరి రేవు ప్రాంత మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. వేసవికాలం రాకముందే గత నెల రోజులుగా మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని,మున్సిపల్ కుళాయిలు ఉన్న మంచినీరు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ కుమ్మరి రేవు ఏటిగట్టు ప్రాంతంలో బోర్ వెల్ వేస్తామని, కుమ్మరి రేవు ప్రాంతానికి ట్యాంకర్ల ద్వారా తాత్కాలికంగా మంచినీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి ఏసుబాబు, సిహెచ్ కళావతి, కే అప్పల నరసమ్మ, కే సావిత్రి, కే బేబీ నాయకత్వం వహించారు.

## 5న చంద్రబాబు ప్రజా గళం సభను విజయవంతం చేద్దాం

### - ఎమ్మెల్యే నిమ్మల పిలుపు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లులో 5వ తేదీన తలపెట్టిన టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేద్దామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. స్థానిక లైన్స్ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం సాయంత్రం జరిగిన టిడిపి జనసేన బిజెపి కూటమి ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ ప్రజా గళం సభను విజయవంతం చేయడంలో కూటమి నాయకులంతా సమిష్టిగా కృషి చేయాలి అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా రాజకీయంగా అన్ని రకాలుగా దివాలా తీసింది అని ఆరోపించారు. బూత్ స్థాయి నుంచి ఓటర్లను గుర్తించే విధంగా నాయకులు కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. ముందుగా కూటమి నాయకులను పరిచయం చేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామానాయుడు ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, బోనం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, కర్నేన రోజారమణి, పెచ్చెట్టి బాబు, జీవి, జక్కంపూడి కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు జీవి రాష్ట్ర టిడిపి కార్యదర్శి పిచ్చటి బాబు ఎలమంచిలి మండలం టిడిపి అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు పాలకొల్లు మండలం టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కర్ కార్యదర్శి పాముల రజిని, సమయమే కమిటీ సభ్యులు ధనాన్ని సూర్య ప్రకాష్ భావన మనసుకు మీసాల రామచంద్రరావు బొప్పన హరి కిషోర్ బోనం నాని సహదేవుడు జనసేన జనసేన టిడిపి అధ్యక్షులు సూరి, బీజేపీ నాయకులు జక్కంపూడి కుమార్ పట్టణ కార్యదర్శి కొండ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చేసేదానిలోనే సంతోషం






### శ్రీ వాసవిలో రెండు రోజుల స్పెక్ట్రా 2కె24 ను ప్రారంభించిన డాక్టర్ యండమూరి

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుండి రెండు రోజుల పాటు స్పెక్ట్ర 2కె 24 పేరుతో నిర్వహించనున్న సాంకేతిక ఉత్సవాన్ని ప్రముఖ నవలా రచయిత, చలన చిత్ర దర్శకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఛార్టర్డ్ అకౌంటెంట్ అయిన డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఏ పని చేసినా దానిని ఇష్ట పూర్వకంగా చేసినప్పుడే దాని ఫలితాన్ని సంతోషంగా ఆస్వాదించగలమన్నారు. విద్యార్థులుగా మీరు పడే నాలుగేళ్ళ కష్టం మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది అని గుర్తించగలిగితే విజయం మీ సొంతం అవుతుందన్నారు. ఒకప్పుడు మీలాగా ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన వారే మొక్కవోని దీక్షతో చదువుకుని ఇప్పుడు అత్యున్నత స్థాయికి ఎదిగారాని అందుకే విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చక్కగా చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న విషయాలను కూడా గమనిస్తూ ఉండాలని అప్పుడే ఏ పరిస్థితులనైనా ఎదుర్కొగలిగే మానసిక ధైర్యాన్ని కలిగి ఉండగలరన్నారు. మీలో దాగిఉన్న ప్రతిభను చాటుకోవడానికి ఉపయోగపడే ఇలాంటి టెక్ ఫెస్టలలో పాల్గొని నూతన ఆవిష్కరణల దిశగా సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సబ్బారావు, ఉపాధ్యక్షులు కోట్ల వెంకట రామకృష్ణారావు, కోశాధికారి బాల కాశయ్య, టెక్నికల్ డైరక్టర్ చెక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్‌రావు,డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రాంబాబు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి 11వ వార్డులో ఇంటింటి ప్రచారం





**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** స్థానిక 11వార్డ్ యడ్ల బజారు సెంటర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని గుడాల శ్రీహరి గోపాలరావకుటుంబ సమేతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, ఆయనతో పాటు సతీమణి గుడాల మంగతయారు, తనయుడు గుడాల సాయి బాలాజీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు అభివాదం చేశారు, 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పార్టీ తరపున పోటీ చేయుచున్న గుడాల గోపిని ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, గుడాల గోపి మాట్లాడుతూ వార్డ్‌లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు, ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు అమ్మ ఒడి విద్యాదీవెన జగనన్న ఆసరా నవరత్నాలు వాలంటరీ సచివాలయం వ్యవస్థ స్థాపించి ఈ ప్రభుత్వం చాలా అద్భుతంగా పని చేస్తుందని, చెప్పారు,ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్‌నాయకులు గుణ్ణం నాగ బాబు , రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లె ఆనంద్ ప్రకాష్ , మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ,పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందాక సత్తిబాబు, మాజీ ఏఎంసి చైర్మన్ సాల నరసయ్య , వార్డ్ ఇంచార్జి కోట రత్నం రాజు రాష్ట్ర మహిళా సెక్రెటరీ మద్దా చంద్రకళ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు జిల్లా యూత్ అధ్యక్షులు కూచునపల్లి విన్నునె బాబు , పెద్ద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాస్, గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్స్ చేన్ను విజయ్ , చిన్న మిల్లి గణపతి రావు, గ్రామ సర్పంచుల గ్రామ అధ్యక్షులు పాలకొల్లు టౌన్ వార్డ్ ఇన్చార్జిలు దేవస్థానం చైర్మన్ ను యూత్ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిధులు లేనందునే పెన్షన్లు పంపిణీ చేయలేదు

### - మండల టిడిపి అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు



**పోడూరు, మేజర్‌న్యూస్ :**జగన్ ప్రభుత్వ ఖజానాలో నిధులు లేనందువలనే పెన్షన్ సొమ్మును పంపిణీ చేయలేదని పోడూరు మండల టిడిపి అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధులుంటే ఏప్రిల్ ఒకటో తేదీన ఇళ్ల వద్దనే పంపిణీకి జగన్ ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు. పెన్షన్ సొమ్ము ఇళ్ల వద్ద పంపిణీ చేయకపోవడానికి ఎన్నికల కమిషన్, టిడిపి కారణం కాదని స్పష్టం చేశారు.సీఎం జగన్ ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా పెన్షన్లు సొమ్ముతోపాటు ప్రభుత్వ నిధులు రూ 13 వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడని ఆరోపించారు. సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దనే పెన్షన్ల సొమ్మును యుద్ధ ప్రాతిపదికన పంపిణీకి సాధ్యపడుతుందన్నారు. జగన్ స్వార్థ రాజకీయం వల్లనే పెన్షన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారన్నారు.టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రాగానే ఇళ్ల వద్దనే పెన్షన్ సొమ్ము నాలుగువేలుకు పెంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ సొమ్మును సకాలంలోపంపిణీ చేయకపోతే ప్రభుత్వ సీఈవో జవహర్ రెడ్డి సెర్ఫ్ సీఈవో మురళీధర్ రెడ్డి, సీఎం జగన్‌పైఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజారంజక పాలనే మా లక్ష్యం

### ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** ప్రజారంజక పాలన అందించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడులో మంగళవారం పల్లెపోరు మూడో రోజు కార్యక్రమంలో బొలిశెట్టికి స్థానికులు బ్రహ్మరథం పట్టారు.టిడిపినియోజకవర్గఇన్చార్జివలవలబాబ్జి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తాతాజీతో కలిసిఆయనఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు విసిగిపోయిన ప్రజలు కూటమి రావాలని కోరుకుంటున్నారని వారిఅదృష్టంత్వరలోనే నెరవేరుతుంది అన్నారు. భారీగా ఎమ్మెల్యే ఎంపీ సీట్లు అందించిన ప్రజలను సంక్షేమం పేరుతో వంచించిన జగన్ ను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. 10 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లా బాబి, దాసరి అప్పన్న, టిడిపి జనసేనబిజెపినాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.